# సూర్య కిరణం

చందు సుబ్బారావు



రాజధానిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో భూగర్భశాస్త్రవిభాగానికి ఆచార్య శాంతికిరణ్ గుప్తా అధ్యక్షుడు. డాక్టర్ ఎస్.కె. గుప్తాగా ఆయన దేశంలోని జియాలజిస్టులందరికీ సుపరిచితుడు. విదేశాల్లో కూడా గుప్తా పేరు చాలామందికి తెలుసును. అనేక అంతర్జాతీయ సంస్థల్లో సభ్యుడు. కొన్నింటికి ఉపాధ్యక్షుడూ, ఆసియా పురాజీవశాస్త్రవేత్తల సంఘానికి అధ్యక్షుడున్నూ. స్వాతంత్ర్యోద్యమానికి అయిదారేళ్లు ముందు పుట్టిన శాంతికిరణ్ చాలా కష్టపడి పైకొచ్చినవాడు. చదువుకోవటానికి డబ్బుల్లేక దూరపు బంధువుకు చెందిన 'గుప్తా గోల్డ్ కవరింగ్ వర్క్స్' షాపులో పగలు గుమాస్తాగా పనిచేస్తూ రాత్రులు చదువుకుని బియస్సీ, ఎమ్మెస్సీ పూర్తిచేశాడు. ఇరవై నాలుగో ఏట భూగర్భశాస్త్రంలో డాక్టరేటు సంపాదించి అదే శాఖలో లెక్చరర్‌గా ఉద్యోగం సంపాదించాడు.

గుప్తా కృషి, పట్టుదలా, అంకితభావాన్ని చూసిన సీనియర్లు మరి మూడేళ్లలో రీడర్‌గా ప్రమోట్ చేశారు. డాక్టర్ గుప్తా పురాజీవశాస్త్రంలో ప్రసిద్ధుడయ్యాడు. కోట్ల సంవత్సరాలనాడు శిలల్లో ఉన్న జీవుల ముద్రలను 'శిలాజాలు' అంటారు. శిలాజాలు (ఫాసిల్స్) ఇచ్చే సమాచారాన్నిబట్టి రాళ్ల వయసును, పురాతనజీవుల ఉనికి, పరిణామాలను అధ్యయనం చేసే శాస్త్రాన్ని పురాజీవ శాస్త్రం (పేలియంటాలజీ) అంటారు. డాక్టర్ గుప్తా తన శిష్యురాలు సత్యప్రియతో కలిసి భారతీయశిలల్లో అనూహ్యమైన శిలాజాలను పసిగట్టి పరిశోధనపత్రాలుగా ప్రచురించాడు.

సత్యప్రియ చాలా అందమైన అమ్మాయి. ఆమె నవ్వితే ఆడవారికి అసూయ పుడుతుంది. మగవాళ్లకు మైమరపు కలుగుతుంది. ఆ రోజు రాత్రి నిద్ర చెడిపోతుంది. సత్యప్రియ స్నేహం కోసం డిపార్టుమెంటులో చాలామంది పరితపించారు. తోటి పరిశోధకులూ, ఉపాధ్యాయులూ కూడా! డిగ్రీ త్వరగా పూర్తి అవుతుందనీ, బాగా పేరున్నవాడు గనుక భవిష్యత్తు బావుంటుందని డాక్టర్ గుప్తా గారి దగ్గర చేరింది. చేరిన తక్షణం గుప్తాగారు తన ఏ.సి. గదిలో సత్యప్రియకు సీటిచ్చి దాదాపు బంధించేయటమే మిగతావారికి కంటగింపయింది. సత్యప్రియ దర్శనమే కరువైంది. పైగా నెలకో పరిశోధనపత్రం ప్రచురించటమూ, జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు గుప్తా గారితో కలిసి ఆకాశయానాలు చెయ్యటమూ మరింత బాధించింది.

శాఖాధ్యక్షుడుగా ఇతరులు తరచు లోనికి రావటం, అంతరాయం కల్పించటం వీరిరువుర్నీ చూడటానికే అని భావించి గుప్తా శాఖాధ్యక్షపదవి ఆచార్య కృష్ణప్రసాద్ ముఖర్జీకి వదిలేశాడు. దాంతో గదిలోకి ఇతరుల రాకపోకలు కూడా ఆగిపోయాయి. సత్యప్రియకు అనతికాలంలో డిగ్రీతోపాటు లెక్చరరు ఉద్యోగమూ వచ్చింది.

ఏసీ గదిలో ఏం జరుగుతోందో మిగతా సహోద్యోగులకు అంతుపట్టలేదు. ఉష్ణం వెలువడుతోందనీ, పొగలొస్తున్నాయనీ, ఏవో మూల్గులు వినిపిస్తున్నాయనీ, పాములు పాకుతున్నాయనీ జోకులు వేసుకునేవారు. వీరిలో కాసింత ఉత్సాహవంతుడైన రణధీర్ ఛటర్జీ ఇంకాస్త ముందుకు పోయి, "పాములు కాదు... పసిపిల్లల ఏడ్పులు వినిపించే తరుణం ఆసన్నమైంది!" అని సరసోక్తిని సాగదీసేవాడు. వీటి గురించి తమలో తాము ఎన్ననుకున్నా కృష్ణప్రసాద్‌కు చెప్పలేకపోయేవారు. కారణం, ప్రసాద్ సత్యప్రియ అన్నయ్యకు తోడల్లుడు! ఈ విషయంలోని అనౌచిత్యాన్ని గమనించినా ప్రసాద్ నిర్లిప్తంగా ఊరుకోవలసి వచ్చింది. అటు బంధువూ... ఇటు సుప్రసిద్ధ పురాజీవశాస్త్రబిందువూ... కావటమే అందుక్కారణం!


నెలకో పరిశోధనపత్రం ఎలా రాస్తున్నారు? ఎలా విడుదల చేస్తున్నారు? ఎప్పుడు ఏ శిలా ప్రాంతాలకు వెళుతున్నారు? చూడబోతే ఏడాదికి మూడు విదేశీ పర్యటనలు... శిలాజాలను వెతికిందెప్పుడు ? పట్టిందెప్పుడు? సత్యప్రియగారు ఏసీ గదిని వీడిందెప్పుడు? అని మిగతా అధ్యాపకులు కూనిరాగాలు తీసేవారు! ఏమైతేనేం? 1985లో సత్యప్రియ రీడర్ అయిన్నాటికి, గుప్తాగారు భారతీయ పురాజీవశాస్త్రవేత్తల్లో తిరుగులేని ప్రముఖుడై జాతీయఅకాడమీలో గౌరవ సభ్యత్వం పొందాడు. పద్నాలుగు పిహెచ్‌డీలు, మూడు వందల పరిశోధనపత్రాలకు కర్తృత్వం వహించాడు. అందులో సగానికి పైబడి సత్యప్రియకు భాగస్వామ్యకర్తృత్వం ఉంది. నేడో రేపో సత్యప్రియ ప్రొఫెసర్ కావటం ఖాయం అని తెలుస్తోంది. ఈలోగా గుప్తాగారిని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పాలకసభ్యుడుగా ప్రభుత్వం నియమించింది. గుప్తాగారి ఊర్ధ్వచలనానికి జడిసిపోయి ముఖర్జీ, ఛటర్జీ ఇత్యాదులంతా బేషంతుగా గౌరవించటం తప్ప ఇతరమార్గం లేకపోయింది.

ఆయన పరిశోధనపత్రాల్ని పరిశీలించిన సహోపాధ్యాయులు ముఖర్జీతో "ఇదేమిటండీ! ఈ శిలాజం తూర్పు కనుమల్లో ఎలా దొరికింది? ఈ శిలాజం హిమాలయన్ రాక్స్‌లో ఎలా సంభవం? అంతా అయోమయంగా ఉందే!" అని అనేవారు. ప్రసాద్ కేమీ పాలుపోయేది కాదు. ఒకవేళ నిజంగా ఇది మాయేనని అంగీకరిస్తే, సత్య అందులో భాగస్వామి అవుతుంది. రగడ రేగుతుంది. సత్యకు రాబోయే ప్రమోషన్ ఆగిపోతుంది. తనకు చెల్లెలు వరసయ్యే మనిషికి అన్యాయం చేసినట్లవుతుంది. ఇంతా చేసి గుప్తా-సత్యల పరిశోధనపత్రాల్లోని విశేషాలు సరికావని నిరూపించేదెలా? సవాలు చేసి రీసెర్చి పత్రికలకెక్కి 'కౌంటర్ ఎవిడెన్స్' చూపించకపోతే పరిశోధన ప్రపంచం తగవు తెచ్చినవారిని ముక్కచీవాట్లు పెడుతుంది. అందుచేత ఎన్ని మల్లగుల్లాలు పడినా, బయటపడినవారూ లేరు... బహిరంగంగా అధిక్షేపించినవారూ లేరు... ఒక్క కృష్ణముఖర్జీ చేయగలడు. కానీ చేయటం కుదరదు. పైగా గుప్తా తనకు అనేకమార్లు విదేశీపర్యటనలకు అవకాశం కల్పించాడు. యూనివర్సిటీ అధికారులతో చెప్పి తన ప్రాబల్యంమేర ఒప్పించి పదవులిప్పించాడు. రణధీర్ ఛటర్జీ వొక్కడే గుప్తాకు ప్రత్యర్థి అని తేలిపోయింది. పైగా సత్యప్రియతో ఆచార్య పదవికి పోటీ పడబోతున్నాడు... గుప్తాగారు ఛటర్జీ వ్యాఖ్యలూ, విమర్శలూ అన్నీ విని ఒక నిర్ణయానికొచ్చారు. గుప్తా నిర్ణయం శిలాశాసనమై, శిలాజంలా రాళ్లకు అతుక్కుపోతుంది .. మరి వదలదు!

భూగర్భశాఖలో పోస్టు లెక్కువయ్యాయని, పక్కనే ఉన్న భూభౌతికశాఖలో పోస్టులు తక్కువయ్యాయని రణధీర్‌ను బదిలీ చేయించాడు. ఆ దెబ్బకు రణధీర్‌కు మూర్ఛ వచ్చింది. తక్కుంగలవారిలో ప్రేమదాస అనే ఒక ఉపాధ్యాయుడిది తప్ప ప్రతిపక్షం నోళ్లు మూతబడ్డాయి. ప్రేమదాస 'ఇది అన్యాయం అనీ, తన ప్రియశిష్యురాలు సత్యకు మార్గం సుగమం చేయటానికే ఇలా చేయించాడనీ' గుప్తాపై అధికారులకు రిపోర్టిచ్చాడు. "కొండకు ఢీకొంటున్నాడు... వీడి తల శిలాజమైపోతుం"దని అందరూ భావించారు. అలా జరగలేదు కానీ, మరోలా జరిగింది. ప్రేమదాసకు చిన్న బలహీనతుంది! దానిపై సత్యప్రియ సమ్మోహనాస్త్రాన్ని ప్రయోగించాడు గుప్తా.

సత్య ఏ.సీ. గది నుండి బయటకు వచ్చి తరచు దాస్ రూమ్‌లోనికి వెళ్లి సబ్జెక్టు విషయాలు చర్చిస్తోంది. ఆమె నవ్వు తప్ప మిగతా విషయాలేమీ అతనికి వినపళ్లేదు... కనపళ్లేదు... ఆయన రిపోర్టును అధికారులు చెత్తబుట్టలో పారవేశారు. మరుక్షణం సత్య ప్రేమదాసను మురుగ్గుంటలో విసిరేసింది.

ఎవరికైనా అవసరాలు విలువలకన్నా ప్రధానమైనవి. భయం సత్యం కన్నా ప్రమాదకరమైనది. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ శాంతికిరణ్ గుప్తాకు 1987 జనవరి 31వ తేదీన భారత ప్రభుత్వం ఉత్తమశాస్త్రవేత్త అవార్డు ప్రకటించింది. సత్యప్రియకు ఉత్తమ ఔత్సాహికపరిశోధక అవార్డు లభించింది. అందరూ దిగ్భ్రాంతి చెందారు...



## కళ కళకళ్లాడాలి!

"ఈరోజు సగటు మానవుడికి ఏకైక వినోద సాధనం సినిమా. దైనందిన జీవితంలో సినిమా చూడటం ఒక భాగమైపోయింది. సినిమాకి భాషాభేదా లుండకూడదు. తన పర భేదా లసలే ఉండకూడదు. అంతా కలిసికట్టుగా పరిశ్రమ స్థాయికి చేరిన సినిమాని డెవలప్ చేయడానికి తమవంతు కృషి అందించాలి!" అన్నారు నిర్మాత అచ్చిరెడ్డి.

**మరి తెలుగు నటీనటులకు పరభాషా నటీనటుల ప్రవేశం బాధ కలిగిస్తోంది. అది వారి జీవన్మరణ సమస్య అంటున్నారు?**

"ఇది సరైన వాదం కాదంటాను. నాలుగు దశాబ్దాలకు పూర్వం మన సీనియర్ నటీనటులు అక్కినేని, యస్వీఆర్, సావిత్రి, యన్టీఆర్, కన్నాంబ, ఇంకా ఎంతోమంది కళాకారులు తమిళంలో సంచలనం సృష్టించారు. ఇక్కడ పాత్ర....ఆ పాత్రకి నటీనటులు ఎంతవరకు ఉన్నత ప్రమాణంగల నటనను అందించ గలుగుతారు అన్నంతవరకే ఆలోచించాలి. ఇది నటీనటులకి మాత్రమే వర్తించదు. సాంకేతిక నిపుణలక్కూడా వర్తిస్తుంది. కె.వి. మహాదేవన్‌గారిని ముద్దుగా మనం 'మామా' అన్నాం. అంటున్నాం. మార్కెస్‌బార్ట్లే. రవికాంత్ నగాయచ్, రెహమాన్‌గార్లకి మనం పెద్దపీట వేశాం. వారి శిష్య ప్రశిష్యులే ఈరోజు ఉత్తమ సాంకేతిక నిపుణులుగా చెలామణి అవుతున్నారు. ఈరోజు అత్యధికశాతం పాటలు పాడుతున్న మహిళా గాయని చిత్ర - లోగడ జేసుదాసుగారు ... వీళ్లంతా కళాకారులు. గొప్ప కళాకారులు. మనం గొప్పదనాన్ని ఆస్వాదించాలి. అలాగే మనలో ఉన్న ప్రతిభని పలువురికీ తెలిసేలా ఎక్స్‌పోజ్ చెయ్యగలగాలి!" అన్నారు అచ్చిరెడ్డి విశ్లేషణతో.

-ఐ.ఆర్.

## సెక్స్‌పోజింగ్ భ్రమ!


**సూ**టిగా మాట్లాడటం, మాట తేడా వస్తే ఉతికారేయడం తన అలవాటంటుంది సాక్షి.

**సినిమాల్లో సెక్స్‌పోజింగ్ ఎక్కువవుతోంది. దీనిమీద మీ అభిప్రాయం ఏమిటి?** అని అడిగితే, "నిజమేనండీ! సెక్స్‌పోజింగ్ ఒక్కటే సక్సెస్‌కి బారామీటరు కాదు. ఇది కేవలం అపోహ, భ్రమ మాత్రమే! స్విమ్మింగ్ సూట్స్, అల్ట్రా మాడరన్ డ్రెస్ చూసి, సినిమాని విరగబడి చూస్తారనుకుంటే అది తప్పని బాక్సాఫీసు రుజువు చేస్తోంది."

**మీరు యంగ్ హీరోలతో నటిస్తున్నప్పుడు విజృంభించి మరీ నటిస్తూంటారు. చాలా క్లోజ్‌గా మూవ్ అవుతారు. మీరు ఎక్స్‌పోజింగ్‌కి దూరం అని మీ మాటల ద్వారా అంటున్నారు. ఏది నిజం?**

"ఏమండీ! ఎక్స్‌పోజింగ్ నేను చేయడమేమిటండీ...పాత్ర చేస్తుంది. ఏ పాత్ర అయినా ఆపోజిట్ పాత్ర బిహేవియర్‌నిబట్టి చేస్తుంది. ఒక్కోసారి బుద్ధిమంతుడైన ప్రియుడ్ని రెచ్చగొట్టడానికి టీజ్ చేస్తూ, పాట పాడవలసి వస్తుంది. నేను అలా చేయనంటే పాత్ర బతుకుతుందా? నా ఆర్గ్యుమెంట్ ఒకటే ... పేర్లెందుకు గానీ, ప్రతి సినిమాలోనూ ఈ అమ్మాయి యంగ్ చాప్, గ్లామర్‌గా ఉంటుంది, బాడీ చూపిద్దాం, తొడలు చూపిద్దాం అని అనుకుంటే చిర్రెత్తుతుంది. అలా చేసినా, సినిమాలో పస లేకపోతే పల్టీ కొడుతుంది. ఇది నిజం!"

-ఐ.ఆర్.



ఆనందించలేదు కానీ అభినందించారు.

"ఎందుకొచ్చిన గొడవ? నల్లురితో నారాయణ!" అన్నారు.

పక్క డిపార్ట్‌మెంటులో మగ్గిపోతున్న రణధీర్ మాత్రం "అవున్లే... వెధవ శరీరం... మాంసపు ముద్ద... తరిగేదీ, చెరిగేదీ ఏముంది? ఏసీ గది వీడకుండా అవార్డులు కొట్టేయవచ్చు!" అని సత్య విషయం, ఆమె బంధువు ముఖర్జీ ముఖాన అనేశాడు. ముఖర్జీకి తల కొట్టేసినట్లయింది!

సత్య అన్నయ్యతో అన్ని విషయాలూ మాట్లాడాడు. "అయిందేదో అయిపోయింది. పెళ్లి వయసు దాటిపోయింది. ఇహ కాపురం వయస్సు కూడా దాటిపోకముందే ఎవర్నయినా చేసుకుంటే బావుంటుంది. తనకన్నా పదిహేనేళ్లు పెద్దయిన గుప్తాగారితో ఎలా వుండగలదు? ఉండి ఏం చేయగలదు ?" అని ప్రస్తావించాడు. తోడల్లుడి మాటలు సత్య అన్నయ్యకు తగలరాని చోట తగిలాయి. చెల్లెలుపై ఆగ్రహించాడు. అటో ఇటో తేల్చుకోకపోతే నా ఇంట్లో వుండవలసిన అవసరం లేదని హెచ్చరించాడు. సత్యను బాధ, అవమానం చుట్టుముట్టాయి. గుప్తా దేశంలో లేడు. మిచిగాన్ విశ్వవిద్యాలయంలో అతిథి ఆచార్యుడుగా ఆరు నెలల నుండి అమెరికాలో ఉంటున్నాడు. అన్ని విషయాలూ అమెరికాకు ఉత్తరం రాసింది. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నానని తెలియచేసింది.

ససేమిరా వీల్లేదనీ, తను లేకపోతే పరిశోధనలకు అంతరాయం ఏర్పడుతుందనీ, తనకు రెండేళ్లపాటు అమెరికాలో ఫెలోషిప్ ఏర్పాటు చేసినందున తక్షణం వచ్చేయమనీ ఫాక్సులో వర్తమానం పంపాడు గుప్తా.

అమెరికా వెళ్లకపోవటమో, అన్నయ్యకు దూరమవటమో సందిగ్ధంలో పడింది సత్య. బాగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చింది. కాగితం, కలం తీసుకుని... "ఒక సామాన్య స్త్రీని అభివృద్ధిలోనికి తెచ్చి ఓ రూపం ఇచ్చారు. అందుకు ప్రతిగా నా రూపం మీకు అనేక సేవలు చేసింది. నేను మీ ఋణాన్ని ఉంచుకోలేదు. నా జీవితం నేను సరిదిద్దుకునే అవకాశం ఇవ్వగలరు. వచ్చే నెల మూడవ తేదీన అన్నయ్య స్నేహితుడు మాధవన్‌ను పెళ్లాడబోతున్నాను. ఆశీర్వదించండి!" అంటూ గుప్తాకు జవాబు పంపించింది.

పెళ్లయిపోయింది కానీ గుప్తాగారి నుండి జవాబు రాలేదు. ఆయన ఆశీర్వాదం నేరుగా మహాత్మాగాంధీ విశ్వవిద్యాల ఉపాధ్యక్షులకు పంపించాడు. జియాలజీ శాఖలోని ప్రొఫెసర్ పోస్టును తక్షణం నింపటానికి ఏర్పాట్లు చేయాలనీ, ఇంటర్వ్యూ నాటికి తాను దేశం తిరిగొస్తున్నానీ వర్తమానం పంపించాడు.

✣ ✣ ✣

సత్యప్రియ నూత్నదాంపత్యసంతోషం నెల రోజులయినా సాగకముందే గుండెల్లో రాయి పడింది. ఇంటర్వ్యూ తేదీకి నాల్గు రోజుల ముందు గుప్తా దేశంలోకి అడుగుపెట్టాడు. పెట్టడమే తరువాయి... మరోలేఖ విశ్వవిద్యాలయాధికారులకు పంపించాడు.

"సత్యప్రియకు బంధువు కావటంచేత కృష్ణ ముఖర్జీ ఇంటర్వ్యూలో ఉండటం కుదర"దని దాని సారాంశం. పాలకవర్గసభ్యుడి సూచన ఆదేశంగా అధికారులు స్వీకరించారు. గుప్తాగారి సూచన మేరకు సత్యప్రియను ఏసీ గది నుండి మరో గదికి మార్పు చేశారు. దేశం వచ్చిన రోజు సత్యప్రియ గురువు గారిని పలకరించింది. ఆయన మాట్లాడకుండా మొహం తిప్పుకున్నాడు. తన పుస్తకాలూ, వస్తువులూ తీసుకుని తన గదికి వెళ్లిపోవలసిందిగా ప్యూనుచేత చెప్పించాడు.

✣ ✣ ✣

ఆచార్య పదవి ఇంటర్వ్యూకు సత్యతోపాటు ప్రేమదాస, రణధీర ఛటర్జీ కూడా వచ్చారు.

ఇంటర్వ్యూలో గుప్తాగారితోపాటు ఇతర విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ముగ్గురు ఎక్స్‌పర్ట్ సభ్యులున్నారు. వైస్ ఛాన్సలరు అధ్యక్షుడు. సభ్యులడిగిన ప్రశ్నలకు సత్య జవాబు చెప్పలేకపోయింది.

"సే, డా. సత్యా! ఫలానా శిలాజం వింధ్య పర్వతాల్లో దొరికిందన్నావు. ఎక్కడ ఎలా దొరికింది?"

జవాబు లేదు. సత్యకు తెలియదు. తెలుసును గానీ చెప్పలేదు ...

"ఆ శిలాజం ఉన్న రాళ్లు ఆల్ప్స్ పర్వతాల్లో తప్ప దొరకవు! హిమాలయాల్లో ఎలా దొరికాయి?"

"తెలియదు!" సత్య.

"శిలాజాలపై గుప్తాగారితో కలిసి ఇన్ని పత్రాలు ప్రచురించావు. ఈ మాత్రం చెప్పలేవా?"

"తెలియదు. ఆయనకే తెలుసును!" సత్య.

"పోనీ గుప్తాగారు చెప్పినా సరే!" అని ఒక ఎక్స్‌పర్ట్ సభ్యుడు అందించాడు.

"ఇంటర్వ్యూకొచ్చింది నేనుకాదు!" గుప్తాగారి సమాధానం.

అధ్యక్షస్థానంలోని వైస్ ఛాన్సలర్ కల్పించుకుని, "అవును. ఆయన నడగటం భావ్యం కాదు!" అని సభ్యులను ఊరడించాడు.

"ఓకే! డా. సత్యా! ప్రొఫెసరు పదవి కోసం వచ్చిన దానివి నీ పరిశోధన నీకే తెలియదంటే ఏమనాలి? మేము ఎలా భావించవలసివస్తుంది?" అని వి.సి.గారు ప్రశ్నించాడు కించిత్తు

అసహనంతో!

సత్యను అవమానం దహించింది. ఆగ్రహం కూడా కలిగింది. గుప్తా గారు కల్పించుకోనందుకు బాధ వేసింది. తన పరిస్థితికి తనమీద తనకే అసహ్యం వేసింది. అయినా ఏం చెప్పటానికీ, ఏం చెయ్యటానికీ పాలుపోలేదు.

ఇంటర్వ్యూ పూర్తయింది. సత్య కన్నీళ్ల పర్యంతమయింది. మెల్లగా లేచి బయటకు వచ్చింది.

ఆ పోస్టును రణధీర్‌కు ఇవ్వటానికి స్వయంగా గుప్తాగారు ప్రతిపాదించగా అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆమేరకు మరో నాల్గు రోజుల్లో ఆర్డర్లు అందాయి. తన విద్యార్థిని, తనతోపాటు వంద పరిశోధనపత్రాలు ప్రచురించిన వ్యక్తి ఆచార్య పదవికి అనర్హురాలని నిర్ణయించటంలోని అనౌచిత్యం గుప్తాగారు పట్టించుకోలేదు. కక్ష విచక్షణతను చంపివేసింది.

✣ ✣ ✣

డిపార్టుమెంటులో ఒక్క రణధీర్‌కి తప్ప మిగతావారికి నవ్వాలో ఏడవాలో తెలియలేదు. సత్య ఏడ్చింది. ప్రేమదాస నవ్వాడు. మిగతావాళ్లు నవ్వుతూ బాధపడ్డారు. కృష్ణప్రసాద్ ముఖర్జీ జరిగిన ఉదంతానికి బాధతోపాటు కోపాన్నీ, అన్యాయం మీద ఆగ్రహాన్ని వెలిబుచ్చాడు. అంతా అరణ్యరోదనని మాత్రం అందరూ గ్రహించారు. మూడు నెలలు గడిచాయి. మౌనంగా రోజులు లాగిస్తున్న సత్యకు విదేశీ ఉత్తరం వచ్చింది. అందులో ఇలా వుంది-

"27-10-94,
సిడ్నీ

"డియర్ సత్యప్రియా!

"శిలాజాలపై మీ పరిశోధనపత్రాల్ని చాలావాటిని చూడటం జరిగింది. గుప్తాగారితో కలిసి మీరు ప్రచురించినా, వారు తీరిక లేనివారని భావించి మీకు రాస్తున్నాను. ఈపాటి అనుమానాన్ని కూడా ఎవరూ మీముందు వెలిబుచ్చలేదనుకుంటాను. మీరు కనుగొన్న శిలాజాలు భారతదేశంలో ఏయే ప్రాంతాల్లో ఏయే రాళ్లల్లో కనుగొన్నారో ఫొటోలతో సహా వివరాలు కావాలి. లేదా వివరణలు పంపిస్తే నేనే వచ్చి ఇండియాలో వెతుక్కుంటాను. ఒక్క శిలాజం ఎప్పుడూ దొరకదు. దాని తోటి శిలాజాలు ఇంకా ఉండే ఉండాలి... వాటిని వెదికి పట్టుకోకపోతే మీ పరిశోధనపత్రాలకు అభిజ్ఞత ఉండదు.

గుప్తాగారితోపాటు మీకు కూడా అపఖ్యాతి, అపప్రథ లభిస్తాయి. సత్యప్రియత్వం శాస్త్రవేత్తలకు అత్యంత పవిత్రమైనది. ఇది కేవలం పునఃపరిశీలనలకు, పరిశోధనప్రవృత్తికి సంబంధించినదే తప్ప మీ మీద నేరారోపణ కాదు. అర్థం చేసుకోగలరు. అపార్థాలకు తావివ్వకుండా జవాబివ్వగలరు.

శుభాకాంక్షలతో ...
భవదీయుడు
డా. మేజర్ ట్రూత్,
ఆచార్యుడు, పురాజీవ శిలాధ్యయన సంస్థ,
సిడ్నీ యూనివర్సిటీ
ఆస్ట్రేలియా."

సత్యప్రియకు సత్యసందర్శనానికి అవకాశం లభించింది. అవమానభారంతో, అపరాధ భయంతో, తన నూతనజీవితాన్ని వైకుంఠపాళీగా వాడుకున్న గుప్తాగారిపట్ల ద్వేషంతో, తెగింపుతో నిజాలను మాల గుచ్చి, మేజర్ ట్రూత్‌కు సమాధానం రాసింది. సవివరంగా రాసింది. ఇందుకు తాను బాధ్యురాలను కానని, గుప్తా పరిశోధనాంశాలను ప్రశ్నించి వాటి ఉదాత్తతను శంకించే వయస్సూ, హోదా తనకు లేవనీ, న్యాయాన్ని జరిపించేటప్పుడు ఈ అంశం పరిగణించగలరనీ... వివరంగా వినయంగా రాసింది. రాసి పోస్టు చేసింది. ఆ ఉత్తరం అటు వెళ్లగానే, ఇటు పత్రికల్లో ...

✣ ✣ ✣

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా డాక్టర్ శాంతికిరణ్ గుప్తా నియమితుడయ్యే అవకాశం ఉన్నట్లు పేపర్లలో వచ్చిన వార్త చూసి సత్యప్రియ మూర్ఛపోయింది. ప్రభుత్వానికి సూచించిన పేర్లలో శాంతికిరణ్‌గుప్తా పేరును ప్రభుత్వం దాదాపు ఆమోదించినట్లేనని ఏ క్షణాన్నయినా ఆదేశాలు జారీ కాగలవని యూనివర్సిటీలో అట్టుడికిపోయింది. మిగతా ఆచార్యులు, ఉపాధ్యాయులు, పాలకసిబ్బందీ కెరటాలుగా తరలివచ్చి గుప్తాగారికి అభినందన పరంపరలు అందచేస్తున్నారు.


"ఇంకా రావాలి గదా... లెటజ్ వెయిట్!" అని గుప్తాగారు కేవల వినయభూషణకిరణంలా సమాధానం ఇచ్చాడు. ఆర్డరు టైపవుతున్నట్లు శబ్దం అందరి గుండెల్లోనూ టిక్కుటిక్కుమంది.

తన గదిలో ఒంటరిగా కూర్చున్న సత్యకు కళ్లముందు చీకటి ఆవరించింది. ఇన్ని సంవత్సరాల తన కథకు పతాకసన్నివేశంలా అంధకారం అలముకుంటోందనిపించింది. టైమెంతయిందో తెలియలేదు. భారంగా లేచి రూమ్‌కు తాళం వేసి బయటకొచ్చేసరికి రాత్రి ఎనిమిదయిందని వరండాలోని గోడ గడియారం చూపిస్తోంది. వరండాలోని దీపాలు ఎందుకో వెలగడంలేదు. జాగ్రత్తగా చూసుకుంటూ అడుగులు వేసింది. వెనుకనుంచి ఏసీ గదికి తాళం వేసి వస్తున్న గుప్తాగారిని గమనించలేదు... ఎవరో భుజంమీద చేయి వేశారు. తల తిప్పింది. గుర్తించి, "గుడ్ ఈవెనింగ్ సార్!" అంది.

"గుడ్ ఈవెనింగ్, సత్యా!"

సత్యప్రియ తన భుజంమీద చేయిని మెల్లగా కిందికి దించి ముందుకు వెళ్లబోయింది.

"సీ... సత్యా! వన్ మినిట్" గుప్తాగారు నిలబడ్డారు.



## అలా అనుకోకూడదు!

తక్కువగా మాట్లాడటం, ఎక్కువగా చేతల్లో చూపించడం వెంకటేశ్ అలవాటు. 'గణేశ్' చిత్రంలో గణేశ్ పాత్రకి అవార్డు రావడం పట్ల తన తృప్తిని వ్యక్తంచేసి కాసేపు మనసు విప్పి మాట్లాడిన సందర్భంగా...

**సీరియస్ పాత్రలు చేసి ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ క్రియేట్ చేసి మళ్లీ కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా గల చిత్రాలు చేయడంలో మీ ఉద్దేశం?**

"ఎంటర్‌టైన్‌మెంట్ పాత్రలు చేయకూడదనా మీ ఉద్దేశం?"

**దానికి తగ్గ హీరోలున్నారు కదా?!**

"అంటే, ఫలానా హీరో ఫలానా పాత్ర మాత్రమే చేయాలన్న ఆంక్షలు ఏమైనా ఉన్నాయా? ఉండవు. నా దృష్టిలో ఎవరు ఏ పాత్రయినా చేయవచ్చు. చేయగలిగిన సత్తా ఉండాలి. ప్రేక్షకులు ఫలానా హీరో ... ఫలానా పాత్ర ... అలా ఇమేజ్ చట్రంలో బిగించేస్తారు. అలా చూడకూడదు. ఎన్ని వైవిధ్యమైన పాత్రల్లో చేస్తున్నారు, ఎంత సమర్థనీయంగా చేస్తున్నారనేది ఆలోచించాలి. అప్పుడే మంచి చిత్రాలు వస్తాయి. మూస చిత్రాలు పోవాలంటే, అభిరుచి అనే పదానికి నిజమైన రుచి తెలియాలంటే ఈ మార్గాన్ని అనుసరించాలి ప్రేక్షకులైనా, హీరో అయినా!"

-ఐ.ఆర్.

## తపాలా బిళ్లల కథలు

# అమెరికన్ జాతీయగీతం




**మూడు సెంట్ల విలువగల ఈ తపాలాబిళ్లని అమెరికన్ ప్రభుత్వం 1948లో విడుదల చేసింది-తమ జాతీయ గీతాన్ని రాసిన ఫ్రాన్సిస్ స్కాట్ కే గౌరవార్థం. ఇది ఇప్పుడు అరుదైన స్టాంప్. చిత్రం ఏమిటంటే, ఈ గీతం రాసింది అమెరికనే అయినా...దీనికి స్ఫూర్తి కలిగించింది, మ్యూజిక్ కంపోజ్ చేసింది బ్రిటిషర్స్.**

ఫ్రాన్సిస్ స్కాట్ ఈ గీతం రాయడానికి ఇన్స్పిరేషన్ బ్రిటిషర్ అయిన కాంగ్రివ్ కనిపెట్టిన రాకెట్లు. కాంగ్రివ్ తండ్రి బ్రిటన్‌లోని రాయల్ ఆర్సెనల్‌కి డైరెక్టర్. ఆ కారణంగా కాంగ్రివ్‌కి గన్ పౌడర్ అందుబాటులో ఉంది. దాంతో అనేక రకాల పరిశోధనలు చేసి 1801లో వార్ రాకెట్‌ని కనిపెట్టాడు. 1812లో బ్రిటన్ అమెరికామీద యుద్ధం చేసింది. ఆ సందర్భంగా ఆ 'వార్ ఆఫ్ 1812'లో రెండు మైళ్ల దూరం వెళ్లి పేలి శత్రునాశనం చేసే ఈ రాకెట్లు బ్రిటిష్ సైనికులు వాడారు.

1814లో బ్రిటిష్ నావికాదళం సెప్టెంబర్ 13 తెల్లవారుజామున బాల్టిమోర్ దగ్గరున్న ఫోర్ట్ మెక్‌హెన్రీమీద కాంగ్రీవ్ రాకెట్లతో దాడిచేసింది(ఆ రాకెట్లు దాన్ని కనిపెట్టిన కాంగ్రివ్ పేరునే చలామణీ అయ్యాయి). వాటి తోకలనుంచి నిప్పులు వస్తూ, చీకట్లలో మెరుస్తూ వందలకొద్దీ రాకెట్లు ఆ కోటమీదకి వెళ్లి పేలి మంటలు వెదజల్లడం ఫ్రాన్సిస్ స్కాట్ కే అనే అమెరికన్ లాయర్ కంట పడ్డాయి.

ఫ్రాన్సిస్ కే సెప్టెంబర్ 13 మధ్యాహ్నం బ్రిటిష్ అడ్మిరల్ కాక్‌బర్న్‌ని కలిసి, మేరిలాండ్‌లో డాక్టర్‌గా పనిచేస్తూ, బ్రిటిష్ సైన్యం ఖైదులో చిక్కుకున్న తన మిత్రుడు డాక్టర్ బీన్స్‌ని విడుదల చేయడానికి వెళ్లాడు. ఆయన్ని గూఢచారిగా భావించి బ్రిటిష్ సైన్యం ఖైదుచేసింది.

స్కాట్ కే ఆ డాక్టర్ గూఢచారి కాదని నిరూపించి తనతో డాక్టర్ బీన్స్‌ని తీసుకువెళ్లబోయే ముందు పోర్ట్ మెక్‌హెన్రీమీద దాడి మొదలవడంతో బ్రిటిష్ ఓడలో ఆగిపోవాల్సివచ్చింది. తన కాబిన్‌లోని పోర్ట్ హోల్‌లోంచి ఆ రాత్రంతా అమెరికన్ కోటమీదకి కాంగ్రివ్ రాకెట్లు ప్రయోగిస్తున్నప్పుడు ఆకాశంనిండా వెలువడ్డ వింతకాంతులను చూస్తూ మేలుకుని గడిపాడు స్కాట్ కే. మర్నాడు ఉదయం వెలుగురేఖల్లో వశంకాని ఆ కోట, దానిమీద రెపరెపలాడే నక్షత్రాలతో అమెరికన్ జెండా అతని కంటపడింది. ఇది అత న్నెంతో పరవశుడ్ని చేసింది. దాంతో స్కాట్ కే కవితా హృదయం ఉప్పొంగి ఓ గీతం రూపంలో అతనిలోని భావాలు స్పందించాయి. ఆ గీతం రాసేప్పుడు స్కాట్ కే పాపులర్ గీతం అయిన 'టు అనక్రాన్ ఇన్ హెవెన్' అనే పాటని మనసులో ఉంచుకుని ఆ ట్యూన్‌కి సరిపడేలా ఈ పాటని రాశాడు. ఈ పాటని చాలా ఏళ్లక్రితం జాన్ స్టఫోర్డ్ స్మిత్ అనే బ్రిటిషర్ బార్లలో పాడుకునే డ్రింకింగ్ సాంగ్‌గా రాశాడు. 18వ శతాబ్దంలో రాసిన ఈ పాట బాగా పాపులర్. ఈవిధంగా బ్రిటిష్ పౌరుడైన కాంగ్రివ్ కనిపెట్టిన రాకెట్లు పేలితే ఇన్స్పిరేషన్ పుట్టి, ఇంకో బ్రిటిషనర్ రాసిన గీతం ట్యూన్‌ని దృష్టిలో ఉంచుకుని ఫ్రాన్సిస్ స్కాట్ రాసిన ఆ గీతం 'ది స్టార్ స్పాంగిల్డ్ బేనర్'. అమెరికన్ జెండాలోని నక్షత్రాల గురించిన పంక్తులతో మొదలయ్యే ఆ పాటను అమెరికన్ కాంగ్రెస్ తమ జాతీయగీతంగా గుర్తించింది. ఇలా నాటకీయంగా పుట్టిన జాతీయగీతాలు ప్రపంచంలో అరుదనే చెప్పాలి.

**-డి. పద్మజ**

"ఎస్ సర్!" ఆగింది. ఇరువురూ ఎదురెదురుగా ఉన్నారు.

తనమీదకు వంగి, చెవి దగ్గరగా తల పెట్టి, "జరిగిందేదో జరిగిపోయింది. ఫర్‌గెటిట్! నీ ప్రమోషన్ క్షణాలమీద వస్తుంది! మాధవన్‌కు డైవోర్సిచ్చేయి... అంతా సవ్యంగానే ఉంటుంది. రాబోయే రోజులు మనవే! నీవిక్కడ రాణివి... నేనక్కడ..."

సత్యప్రియ మాట్లాడేలదు!

"నో హర్రీ! ఆలోచించి నిర్ణయం తీసుకో... జీవితంలో మైనర్ ట్రూత్‌లూ, మేజర్ ట్రూత్‌లూ ఉంటాయి... ఏవి కావాలో మనమే తేల్చుకోవాలి. దానిపై మన భవిష్యత్తూ, సౌఖ్యమూ ఆధారపడి ఉంటాయి."

సత్యప్రియ మాట్లాడలేదు. మరోసారి భుజం తట్టి గుప్తాగారు కదిలి కారెక్కి వెళ్లిపోయారు. సత్య తన 'సన్నీ' వాహనంవేపు నడిచింది.

✣ ✣ ✣

ఏ రోజు ఉదయం పత్రిక శాంతికిరణ్ పట్టాభిషేకసూర్యకాంతిని ప్రసరిస్తుందో అని అందరూ ఎదురు చూడసాగారు. ఆ రోజు ఉదయం అన్ని జాతీయ దినపత్రికల్లోనూ మొదటి పేజీలో -

'పరిశోధనల్తో ప్రపంచాన్ని మోసం చేసిన ఘనుడు!'

'విదేశీ మ్యూజియంల నుండి శిలాజాలను తస్కరించిన భారతీయశాస్త్రవేత్త!'

'దొంగ ఫలితాలతో నిచ్చెనెక్కిన శాంతికిరణం!'

'జాతిపిత పేరును మైలపరిచిన శాస్త్రవేత్త!'

'అంతర్జాతీయ మ్యూజియంల నుండి శిలాజాల అంతర్ధానం!'

'భారతీయ శిలల్లో లేని శిలాజాలను చూపెట్టిన అసత్యకిరణం!'

అంటూ ప్రముఖ దినపత్రికలన్నీ మేజర్ ట్రూత్ అనే ఆస్ట్రేలియన్ పరిశోధకుడి విలేఖరుల సమావేశ వివరాలను ప్రచురించాయి. "నిన్ననే నగరం వచ్చిన ప్రముఖ ఆస్ట్రేలియన్ పురాజీవశాస్త్రవేత్త అందించిన సమాచారం మేరకు... వివిధ దేశాల మ్యూజింల కూరేటర్లు అందించిన రిపోర్టుల మేరకు..." శాంతికిరణంపై సూర్యకిరణం ప్రసరించినట్లు వార్తలు వెల్లడించాయి.

రాజధాని నగరంలోని 'షేక్ షరాయి' కాలనీలోని డాక్టర్ ఎస్.కె. గుప్తా ఇంటిముందు జనం తండోపతండాలుగా గుమికూడారు. ప్రశ్నల బాణాలు సంధించుకున్నారు. కెమెరాలు, వీడియోలు ఎగబడుతున్నాయి.

"ఆయన ఆరోగ్యం బాగాలేనందున ఎవర్నీ కలవటం కుదర'దని' ఆయన భార్యామణి గుప్తా వివరిస్తోంది. ఆయన చిన్ననాడు పని చేసిన 'గుప్తా గోల్డు కవరింగ్ వర్క్స్' నేమ్ బోర్డు కారు గేరేజీలో బూజుపట్టి మూలన పడి ఉంది!

అక్కడ భర్త మాధవన్‌ను సత్యప్రియ గట్టిగా కౌగలించుకుంది. అది భయం వల్లనో, కోర్కెతోనో ఒక్క క్షణం అతనికి తెలియలేదు!

**(పంజాబ్‌లోని ఒక విశ్వవిద్యాలయంలో జరిగిన సంఘటన కథకు ఆధారం... మిగతా వివరాలు కల్పితం... ఇది శాస్త్రవేత్తల సామూహికధర్మానికి సంబంధించినది కాదు.. కేవలం వైయక్తిక సంఘటన!**

**రచయిత**